## బాలకృష్ణ కృషి ప్రశంసనీయం



**తొలి అక్షరం/మహబూబాద్ బ్యూరో డిసెంబర్ 4:** దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడంలో ఒరే బాలకృష్ణ సేవలు ప్రశంసనీయమని వక్తలు కొనియాడారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, టి డబ్ల్యూ ఓ సబిత, మెప్మా పిడి విజయాలు శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒరే బాలకృష్ణ మెప్మా పట్టణ అధ్యక్షునిగా గత 2015 నుంచి 2020 సంవత్సరం వరకు ఉన్న కాలంలో దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడంలో ఎంతగానో కృషి చేశారని తెలిపారు. 30 గ్రూపులు ఒక గ్రూప్ కు ఐదుగురు సభ్యులు ఉన్నారని తెలిపారు.

## సీతారాంపురంలో రాజకీయ పెనుమార్పు - బిఆర్ఎస్‌కు భారీ షాక్

### - యాదవ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పలయ్య, కావటి వెంకన్న కాంగ్రెస్ పార్టీలో చేరిక



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 4:** నెల్లికుదురు మండలం సీతారాంపురం గ్రామంలో రాజకీయ వాతావరణం గురువారం ఒక్కసారిగా మారిపోయింది. బిఆర్ఎస్‌కు గట్టిదెబ్బ తగులుతూ, గ్రామంలోని కీలక నాయకులు మలపరాజు ఉప్పలయ్య, కావటి పెద్ద వెంకన్నతో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్లా యాదవ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భవ్యంగా చేరారు. నాయకులు మాట్లాడుతూ "జనానికి అండగా నిలిచే, సమస్యలపై నిజమైన పోరాటం చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. గ్రామాభివృద్ధి కోసం ఈ అడుగు వేస్తున్నాం" అని పేర్కొన్నారు. గ్రామంలో జరిగిన ఈ చేరికలతో కాంగ్రెస్ శక్తి విపరీతంగా పెరిగిందని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యకలా పాలు మరింత ఉత్సాహంగా సాగనున్నాయని నాయకులు తెలిపారు.

## కిషన్‌నగర్ గ్రామ అభివృద్ధి కోసం...ఉంగరం గుర్తుకు మీ అమూల్య ఓటు వేయండి

### - గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చిల్కామర్రి ప్రవళిక యాదయ్య అభ్యర్థన



**తొలి అక్షరం/ఫరూక్‌నగర్,డిసెంబర్ 04:** ఫరూక్‌నగర్ మండలంలోని కిషన్‌నగర్ గ్రామ సర్పంచ్ పదవికి అభ్యర్థిగా నిలిచిన చిల్కామర్రి ప్రవళిక యాదయ్య ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్థులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రవళిక యాదయ్య మాట్లాడుతూ... కిషన్‌నగర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి, గ్రామ ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి, ప్రతి ఇంటి అభివృద్ధి, ప్రతి కుటుంబ సంక్షేమం మా లక్ష్యమన్నారు. అలాగే గ్రామంలో ప్రధాన సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, నిరుద్యోగం, వృద్ధులకు పింఛన్లు, తాగునీటి సమస్య తదితర అంశాలు తమ దృష్టికి వచ్చాయని ... సర్పంచిగా గెలిపిస్తే కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. శుద్ధి నీటి సరఫరా మెరుగుదల,ఇంటర్ రోడ్లు , సీసీ రోడ్ల విస్తరణ, విద్యా వ్యవస్థను మెరుగుపరచడం,గ్రామ పంచాయతీ పారదర్శక పరిపాలన,మహిళలు, యువత, రైతుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల సేవే మా ప్రధాన ధ్యేయం, నమ్మకం పెట్టుకున్న ప్రజల కోసం క్షణం కూడా వృథా కాకుండా పని చేస్తానని యాదయ్య హామీ ఇచ్చారు. తన సేవలు, నిజాయితీ, క్రమశిక్షణపట్ల గ్రామ ప్రజలు నమ్మకం ఉంచిఉంగరం గుర్తు పై ఓటు వేసి విజయం సాధింపజేయాలని గ్రామస్థులను కోరారు.

## చట్టాలపై అవగాహన కోసం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు







**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 04:** చట్టాలపై అవగాహన కల్పించడం కోసంనేడు పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. అక్కడ పోలీస్ సేవలు వారి త్యాగాల పై విద్యార్థులకు సి.ఐ విజయ్ కుమార్ అవగాహన కల్పించారు. పోలీసుల సేవలు, త్యాగాలు విద్యార్థులకు స్ఫూర్తి - సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు వారికి పోలీస్ విధులు, సైబర్ నేరాలు, గంజాయి వాడకం వల్ల కలిగే అనర్థాలు, ట్రాఫిక్ నియమాలు, భరోసా, షీ టీమ్, సెక్యూరిటీ, డ్రగ్స్ విభాగం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఎలా ఇవ్వాలి, విచారణ ప్రక్రియ ఎలా కొనసాగుతుందనే విషయాలను కూడా వివరించారు. కొన్ని సాంకేతిక పరికరాల వినియోగాన్ని విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో రూపంలో చూపించారు. డయల్ 100 విధానం, కాల్ అందిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో వివరించడంతో పాటు విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఆయుధాలు, పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ పరికరాలు, ట్రాఫిక్ సేఫ్టీ, సైబర్ భద్రత వంటి అంశాలపై సవివరంగా వివరించి మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ చట్టాన్ని గౌరవిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు, డయల్ 100, సైబర్ నేర ఫిర్యాదు నంబర్ 1930, గంజాయి/డ్రగ్స్ ప్రమాదాలు వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ శ్రీకాంత్ , కానిస్టేబుల్స్ వెంకట్ రమణ, చుక్క స్వప్న అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలని పోలీసుల విజ్ఞప్తి

### ● శాంతి-భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: పట్టణ సీఐ విజయ్‌కుమార్ హెచ్చరిక





**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 04:** ఫరూక్‌నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ఉద్రిక్తతలు లేకుండా జరగేందుకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని షాద్‌నగర్ సీఐ విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. గ్రామంలో భారీగా పోలీసులు మోహరించి, ప్రజలకు మరియు పోటీ అభ్యర్థులకు పలు సూచనలు, జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా సీఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ...ఎన్నికల ప్రక్రియలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. అల్లర్లు, గొడవలు, బెదిరింపులు, దుర్వినియోగ ప్రయత్నాలు జరిగితే బైండ్ ఓవర్ కేసులు సహా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలను బాధ్యతగా వినియోగించాలని, వ్యక్తులు లేదా అభ్యర్థులపై అసత్య ప్రచారం, విమర్శలు సోషల్ మీడియా పోస్టులు పెట్టొద్దని సూచించారు. గ్రామంలో భయభ్రాంతులకు గురిచేసే సంఘటనలు, అనుమానాస్పద కదలికలు, ప్రలోభాలు వంటి విషయాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అభ్యర్థులు, కార్యకర్తలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఏవైనా బందోబస్తు సమస్యలు లేదా ఎన్నికల సంబంధిత ఇబ్బందులు ఉంటే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ .ప్రశాంతంగా నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు. పోలీస్ సిబ్బంది ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ షాద్‌నగర్ టౌన్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ 2025




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 04:** సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకుని, ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ సహకారంతో ఈ నెల 9వ తేదీ షాద్‌నగర్‌లోని సాయిరాజా కన్వెన్షన్ హాల్ లో టౌన్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ 2025 ను నిర్వహించనున్నట్లు చెస్ మాస్టర్ వానరాసి జగన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మాట్లాడుతూ...చెస్ ప్రేమికులు, యువ క్రీడాకారులు, పిల్లలు నుండి పెద్దలు వరకు.. చెస్ ఆడే ప్రతీ ఒక్కరూ ఈ టోర్నమెంట్‌లో తప్పకుండా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. ఎంట్రీ ఫీజు రూ. 200 చెల్లించి పేరు నమోదు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ డిసెంబర్ 07 కావున మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన నెంబర్ 9346843126,9666723582 కోరారు. పోటీ రోజున నిష్పక్షపాతంగా నిర్వహించబడతాయి. విజేతలకు ట్రోఫీస్, గోల్డ్ మెడల్స్, ప్రత్యేక బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చెస్ క్రీడ అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, అన్ని వయస్సుల గల చెస్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చెస్ మాస్టర్ జగన్ పిలుపునిచ్చారు.

## టీవీ రిమోట్ గుర్తుకు మీ ఓటు మద్దతు ఇవ్వండి

### ● కొందుర్గు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భీమారం మానయ్య







**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 04:** కొందుర్గు గ్రామ అభివృద్ధి కోసం ప్రజల ఆశల బాటలో ముందుకు సాగుతున్న నాయకుడు భీమారం మానయ్య. ప్రజాసేవే ధర్మంగా చూసుకుంటూ, పదేళ్లకు పైగా ప్రజల్లోనే ఉంటూ వారి సమస్యలు, అవసరాలు, అభిలాషలు ఏమిటో దగ్గరగా అర్థం చేసుకున్న వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. గ్రామంలో తాను చూసిన అనేక సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలనే లక్ష్యంతో ఈసారి సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు భీమారం మానయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ...కొందుర్గు గ్రామానికి కొత్త దిశ, కొత్త దృష్టి తీసుకురావడం నా ప్రధాన ఉద్దేశ్యం. శుద్ధి నీరు, రహదారులు, పచ్చదన అభివృద్ధి, డ్రైనేజీ సదుపాయాలు, గ్రామంలో ఉన్న విద్యా , వైద్య లోపాలను సరి చేయడం నా మొదటి కర్తవ్యం. నేను మాట ఇచ్చేవాడిని కాదు .మాట నిలబెట్టేవాడిని. మీ మద్దతు, మీ ఆశీర్వాదం ఉంటే కోందుర్గును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం నా బాధ్యతగా స్వీకరిస్తానన్నారు. గ్రామంలోని యువత, మహిళలు, వృద్ధులు భీమారం మానయ్య అభ్యర్థిత్వానికి మంచి ఆదరణ ఇస్తున్నారు. ఆయన ఇప్పటివరకు చేసిన సేవలు, అందుబాటులో ఉండే స్వభావం కారణంగా ప్రజల్లో విశ్వాసం పెరిగింది. అభివృద్ధి కోసం , పారదర్శక పాలన కోసం ,కోందుర్గు గ్రామ భవిష్యత్తు కోసం టీవీ రిమోట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేయండని భీమారం మానయ్య గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సర్పంచ్ జోరు గరిష్టం - ఓటరా!

## నీ ఒక్క 'ఓటు' శక్తి.. ఐదు తరాల భవిష్యత్తు!

### మందు గ్లాసు నిమిషం విలువ... ఓటు విలువ ఐదు వసంతాలు!

### నీ 'ఓటు' నీ అంతిమ ఆయుధం - అమ్ముకుంటే ఓడిపోయేది నువ్వే!




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 4:** ఎన్నికల గాలి ఊపిరి పోసుకుందంటే చాలు.. గ్రామంలో దసరా, సంక్రాంతి, బతుకమ్మ పండగలన్నీ ఒకేసారి వచ్చి చేరినట్టు అపూర్వమైన సందడి! అభ్యర్థులకైతే ఓటు దర్శనం కోసం - గడపగడపకు సాష్టాంగ నమస్కారాలు. ఇంటి ముందర కాళ్ల మీద పడిపోయే వరకు నటనలు. ఈ కొద్దిరోజులు ఓటరే రాజు...ఓటరే సాక్షాత్తు దైవం అన్నంత పవిత్ర వాతావర ణం. **కానీ, ఈ అత్యుత్సాహం, ఈ అపారమైన గౌరవం అంతా దేనికోసం? నీ చేతిలో వజ్రాయుధంలా ఉన్న ఒక్క ఓటు కోసం!** నీ సంతకం లేకుండా, నీ సమ్మతి లేకుండా కనీసం పది అడుగులు కూడా ముందుకెళ్లలేని ఈ నేతలు, ఇప్పుడు మాటల సునామీతో ముంచెత్తుతున్నారు. క్షణకాలపు ఆనందం కోసం మత్తు పదార్థాలతో మత్తెక్కిస్తున్నారు. చీకటిమాటున 'శనివారం వస్తున్నట్టు'గా చిల్లర పైసలు జారుస్తున్నారు. **మత్తులో నెట్టేస్తున్న నాయకులు బేజారులో కూరుకుపోయే భవిష్యత్తు** "మందు తగ్గదు అన్నా..బేజారు పోదు అన్నా.." అని ఊదరగొట్టే నాయకులు, నిజానికి నీ భవిష్యత్తునే అనంతమైన 'బేజారు' అగాధంలోకి నెట్టేస్తున్నారు. ఈరోజు నీకు ఇచ్చిన మద్యం బాటిల్, ఇచ్చిన ఆ కొద్ది రూపాయలు - ఒక గంట తాత్కాలిక సంతోషం. కానీ, వాటికి బదులుగా నువ్వు త్యాగం చేసే నీ ఓటు - ఐదు సంవత్సరాల నిరంతర వేదన! ఓటరా! ఆత్మపరిశీలన చేసుకో: నీ ఓటు గ్లాసులో కరిగిపోయే సరుకా? నీ భవిష్యత్తు నోట్లో కరిగిపోయే ఒక చిన్న నాణేమా? ఏ అభ్యర్థి ఎన్ని ఆకర్షణీయమైన మాటలు చెప్పినా - నీ జీవితాన్ని మెరుగుపరిచేది, నీ గ్రామానికి వెలుగు తెచ్చేది కేవలం నీ వివేకవంతమైన ఓటు మాత్రమే.. అడ్డంగా పడే నోట్ల కట్ట కాదు, క్షణికావేశాన్ని పెంచే బాటిల్ కాదు! **తలుపులు మూసే మనుషులు - ఎన్నికల రోజున దేవుళ్లు** ఇవాళ మందు ఇచ్చి, నవ్వుల పలకరింపులతో నిన్ను దేవుడిలా చూసేవాడు, నువ్వు ఓటు వేసిన మరుక్షణమే ఐదు సంవత్సరాలు కనిపించని అదృశ్య వ్యక్తి అవుతాడు! ఆ తర్వాత నువ్వు వెళ్లి, "అయ్యా, నా పని.." అంటూ తలుపులు తట్టినా, నీ ముఖం మీదే తలుపులు మూసే మొండి మనుషులుగా మారిపోతారు. కానీ, ఒక్క ఎన్నికల రోజున మాత్రం - నీవే ఈ దేశంలో గొప్ప ఆయుధం ధరించిన సైనికుడివి! నీ చేతిలో ఉన్నది 'ఓటు' అనే బ్రహ్మాస్త్రం! దాన్ని అమ్ముకుంటే అది నీ ఆత్మగౌరవానికే ఘోరమైన ఓటమి - దాన్ని ధైర్యంగా, విలువగా వాడితే అది నీ తలరాతను, నీ గ్రామం తలరాతను మార్చే అద్భుతమైన గెలుపు! ఓటరా! మర్చిపోకు: మందు బాటిల్ ఖాళీ అవుతుంది, నోట్ల కట్ట జారిపోతుంది, కానీ నీ ఓటుతో నువ్వు తీసు కున్న తప్పుడు నిర్ణయం యొక్క పర్యవసానం ఐదు సుదీర్ఘ సంవత్సరాలు నీ పక్కనే నీడలా కూర్చుం టుంది. ఓటరా.. తక్షణమే మేలుకో! నీ ఓటు నీ అత్యున్నత గౌరవం - నీ గళం - నీ శాశ్వత భవిష్యత్తు!

## పౌర్ణమి సందర్భంగా రామేశ్వరంలో అన్న ప్రసాద వితరణ





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 04:** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల్ రామలింగేశ్వర స్వామి దేవస్థానం రామేశ్వరంలో ప్రతి నెల పూర్ణిమ రోజు అన్న ప్రసాద వితరణ లో భాగంగా ఈరోజు దత్త పూర్ణిమ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది ఈ దత్త పూర్ణిమ అన్న ప్రసాద వితరణ దాత హన్మారి మురళీధర్ గుప్తా మొగిలిగిద్ద ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నీల రవీందర్ మెంబర్షిప్ కమిటీ చైర్మన్ జిల్లా మలిపేద్ద శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు యశ్వంత్ రాజ్ గుప్తా పోల బాలరాజ్ వ్యాపారవేత్త ఉప్పల సత్యం అశోక్ సాయి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

